ప్రజాశక్తి

Vol. 2, no. 73

(Mar. 18, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 73

(Mar. 18, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 18-3-47 మంగళవారం [సంచిక 73

బకింగ్‌హామ్ మిల్లు కార్మికుల సమ్మె

మద్రాసులో మీటింగులపై నిషేధం

మద్రాసు, మార్చి 16

నగరంలో 15 రోజులపాటు మీటింగులు ఊరేగింపులు నిషేధిస్తూ పోలీసు కమీషనరు 41 వ సెక్షను క్రింద ఆజ్ఞలు జారీచేశారు. బకింగ్‌హామ్ కర్నాటిక్ మిల్లు కార్మికుల సమ్మె సందర్భంలో ఈ ప్రకటన చేశారట.

పాలస్తీనాలో మార్షల్లా రద్దు

[illegible], మార్చి 16

రెండు వారాలక్రితం పాలస్తీనాలో [illegible] వగా విధిస్తున్న ప్రాంతాలలో మార్షల్లా [illegible]. ఈమార్షల్లా రేపు (17 వ తేదీ) [illegible] చేయబడుతుందని పాలస్తీనా ప్రభుత్వం ప్రకటించింది.

పంజాబ్‌లో శాంతిస్థాపనకు ప్రయత్నాలు

నెహ్రూ సంచారం; లీగ్‌కు జిన్నా ఆదేశం

అటక్ జిల్లాలో అధ్వాన్న పరిస్థితి

లాహోరు, మార్చి 16

పండిత నెహ్రూ ముల్తాన్‌కు వెళ్ళి మత సామరస్య స్థాపనకై హిందూ-ముస్లిం నాయకుల సంయుక్త శాంతి కమిటీని స్థాపించారు. హిందువుల, సిక్కుల ధన ప్రాణాలకు రక్షణ కల్పిస్తామని నవాబ్ మేజర్ అషిక్ హుస్సేన్ వాగ్దానం చేశారు. రెండు మతాలవారూ కలిసి శాంతిస్థాపనకు పనిచేయాలని నిశ్చయించుకున్నారు.

నెహ్రూ లీగు, కాంగ్రెస్ స్థానిక నాయకులతో కలిసి బాధితప్రాంతాలను చూచారు. గత 48 గంటలలో కొత్త సంఘటనలు జరుగలేదని మిలిటరీ కార్యాలయంవారు నెహ్రూకు తెలియచేశారు. సేట్ [illegible] ధావన్ చంపి ఆయన ఇంటిని సంపూర్ణంగా కాల్చివేసిన చోట్లను నెహ్రూ చూచారు. ఆ యింటిలోనే రౌడీలు కిల్లాను కొట్టారు. ముల్తాన్ నుండి సాయంత్రానికి నెహ్రూ తిరిగి లాహోరుకు చేరుకున్నారు.

"మతకలహాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అమాయకులను ఖూనీచేయడం హేయమైన పని. ఇలాంటి పనితో ఎవరికి లాభంలేదు సరికదా, అందరికీ అపారనష్టం కలుగుతుంది.

"ముస్లిములు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు కాబట్టి, ఇతర మైనారిటీలను కాపాడడం మన ధర్మం. మీరు శాంతికాముకులను వెనుక్కు రప్పించేందుకు, వారిలో నమ్మకం కలిగించేందుకు ప్రయత్నించాలి."

శాంతి స్థాపనకు లీగు నాయకులు చేసిన విజ్ఞప్తి కరపత్రాలతోపాటు రాష్ట్రంలో తిరిగి ప్రచారం చేసేందుకు కొన్ని లీగు వాలంటీరు దళాలను ఏర్పరచారు.

అబ్దుల్ రబ్ నిష్తార్ కూడ లాహోరు వచ్చారు. ఆయన మతసామరస్యానికి తీవ్రంగా ప్రయత్నించవలెనని చెప్పారు. రాష్ట్రంలో మూడురోజులు సంచారం చేస్తారు. తనతో హిందూ నాయకులు రావడంలేదని, వస్తే సంతోషంతో కలిసి తిరుగుతానని ఒక విలేఖరికి నిష్తార్ తెలియచేశారు.

పంజాబు బాధితుల నిధి

సర్దార్ పటేల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 16

సర్దార్ పటేల్ ఈ దిగువ ప్రకటన చేశారు.

"గత రెండు వారాలుగా పంజాబులో విపరీతంగా మతకలహాలు జరిగాయి. ఇంతకు ముందెన్నడూ కనివిని ఎరుగని రీతిగా, ఖూనీలు, తగులపెట్టడం, దోపిడీలు జరిగాయి. ఈ పశుచర్యలకు గురిఅయిన అమాయక ప్రజలకు వెంటనే సాయపడవలసి ఉన్నది. తమ కుటుంబపోషకులు చనిపోయిన కుటుంబాలు వేలకొలది ఉన్నవి. బాధితులు చాలమంది ఆస్తులు పోగొట్టుకున్నారు. తలదాచుకునేందుకు ఇళ్ళు కూడా లేవు.

"ఎంతో బ్రహ్మాండమైన సహాయ కార్యక్రమం జరగాలి. సాయం ఉపయోగపడాలంటే వెంటనే తగినంత చేయాలి. వేలకొలదిగున్న బాధితుల సహాయార్థం శిబిరాలు తెరవాలని చాలమంది అడుగుతున్నారు. కాంగ్రెస్ కోశాధికారి హోదాతో ఇందుకై నేనొక "పంజాబు బాధితులనిధి"ని ఏర్పరుస్తున్నాము.

"వెంటనే విరాళాలను నెం. 1 ఔరంగజేబు రోడ్డు, న్యూఢిల్లీకి పంపాలని కోరుతున్నాము."

లాహోరులో కూడ పంజాబు సహాయక మిటీ ఏర్పడింది. ఈ కమిటీ కోటిరూపాయల సహాయనిధిని సేకరించ నిశ్చయించి, ఒక విజ్ఞప్తిని ప్రకటించింది.

పంజాబుకు గాంధీజీ రావాలి

పంజాబు సోషలిస్టుపార్టీ కార్యదర్శి గాంధీజీకి ఈ దిగువ విజ్ఞప్తిచేశారు: "పరిస్థితి విషమించకుండా ఉండాలంటే వెంటనే మీరు రావాలి. ఈ ఘోరాలను మీరొక్కరే ఆపగలరు."

లీగునాయకుల పర్యటనప్రచారం

రావల్పిండి, మార్చి 16

లీగునాయకులు మందోట్ ఖాన్, గజన్‌ఫర్ ఖాన్, మియా ఇఫ్తికారుద్దీన్ ఈరోజు మతసామరస్య ప్రచారానికై ఇక్కడికి వచ్చారు. [illegible] సభలో వీరు ఉపన్యసించారు. వారిని దళాలుగా గ్రామాలకు వెళ్ళి శాంతిస్థాపనకు పనిచేయమని చెప్పారు. వారింకా యిలా అన్నారు

శాంతి స్థాపనకు కృషి చేయాలని జిన్నా ఆదేశం

ఇతరపార్టీలతోను సహకరిస్తుంది

పంజాబు లీగుకార్యదర్శి వివరణ

బొంబాయి, మార్చి 17

పంజాబు లీగు కార్యదర్శి మియా ముంతాజ్ దౌలతానా ఇక్కడకివచ్చి జిన్నాతో సంప్రతించాడు. లాహోరుకు తిరిగివెడుతూ అ. ప్రె. విలేఖరికి దౌలతానా ఇలాచెప్పాడు.

"పంజాబు దారుణపరిస్థితిని జిన్నాకు తెలియజేసేందుకు వచ్చాను. ఆయన నాకు రెండు ఆజ్ఞలిచ్చాడు: ఒకటి: వెంటనే రాష్ట్రంలో శాంతిస్థాపనకు పంజాబు ముస్లింలీగు సంపూర్ణంగా ప్రభుత్వంతో సహకారం చేయాలి. ఈ సామరస్యాన్ని ఆశయంగా పెట్టుకుని పనిచేసే ప్రతిపార్టీతోనూ సంపూర్ణంగా సహకారం చేయాలి. రెండు: పంజాబులోని మైనారిటీలను రక్షించడం ముస్లిముల ధర్మం.

"ఈ ఆశయాలకోసం పంజాబు లీగు ముస్లిం లందరినీ సమీకరిస్తుంది. హిందూ సిక్కు మైనారిటీల యోగక్షేమాలను కాపాడడం మా ప్రప్రథమ కర్తవ్యమని భావిస్తున్నాము.

"ఇతర పార్టీల సహకారంతో శాంతిని ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పడం లీగు ప్రధాన కర్తవ్యం. అందరూ తమ రాజకీయ వివాదాలను, ఆశయ విభిన్నతలను అణచుకొని పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

లీగు ఉద్యమం మంత్రివర్గాన్ని కూల్చదలపలేదు

"ఇన్నటి దగావా రేశక్తివానికి ఏయేపార్టీ లెలా పనిచేశాయో తెలుసుకోవాలి. గత ఎన్నికలైనతర్వాత మెజారిటీ ముస్లింలకు పాలనలో స్థానం లేకపోయింది. మొత్తం 57 మందిలున్నవారిని 43 మందులున్నవారు పాలించారు. అయినా లీగు శాంతియుతంగా మాత్రమే అసమ్మతి తెలిపింది.

"లీగు ఉద్యమం కేవలం పౌరహక్కుల కొరకే నడిపాము. మంత్రివర్గాన్ని పడగొట్టేందుకు కాదు. మెజారిటీ పార్టీకి అధికార మిప్పవలసిన ఆగత్యముందని తాను రాజీనామా ఇస్తున్నట్టు ఖిజర్ హయత్‌ఖాన్ ప్రకటించాడు. ఇందులో లీగు ఒత్తిడిచేసి రాజీనామా ఇప్పించిందేమీ లేదు.

"ఖిజర్ రాజీనామా ఇస్తూనే లీగు మంత్రివర్గం ఏర్పరచాలనుకుంది. ఇంతలోగా హిందువులు సిక్కులు లీగు మంత్రివర్గాన్ని ప్రతిఘటిస్తామన్నారు. లీగు సాధ్యమైనంత విశాలమైన ప్రాతినిధ్యంతో మంత్రివర్గం ఏర్పరచాలనుకుంది.

"హిందువులు, సిక్కులు అదేపనిగా కొట్లాటలు రెచ్చగొట్టారు. సరే తర్వాత దానిని ఆపడం అందరికీ అసాధ్యమయింది. ఇది అందరికీ నష్టంగా పరిణమించింది.

"లీగు ఏ బెదిరింపులకూ లొంగిపోదు. పంజాబు ముసల్మానులకు న్యాయంగా రావలసిన భాగాన్ని ఏ కొంచెంకూడ వదలివేయదు. మా హక్కులను మేము రక్షించుకోగలం."

చల్లపల్లి ఎస్టేటులో అరెస్టులు

చల్లపల్లి, మార్చి 16

చల్లపల్లి జమీందారు తొత్తులైన వేములపల్లి వెంకటనారాయణ సహాయముతో చల్లపల్లి సబ్‌యిన్స్పెక్టరు రిజర్వుపోలీసులతో నావ్వలపాలెం, ఆముదార్లంక మొదలగు గ్రామాలలో 12 మంది రైతుల నరెస్టు చేశారు. ఈ అరెస్టులు లంకరైతుల వుద్యమ సందర్భంలో జరుపబడినవి. రిజర్వు పోలీసులు, జమీందారు అనుచరులు ఇండ్లదగ్గరనున్న స్త్రీలను దుర్భాషలాడారు. పోలీసులు శ్రీ కుడిపూడి లింగయ్య అను రైతును లాఠీలతో తీవ్రముగ కొట్టారు. చల్లపల్లి తీసుకొనిపోవుచూ దారిలో నడకుదురులో అరెస్టుచేయబడినవారిని మంచినీళ్ళు కూడా త్రాగనివ్వలేదు. నడకుదురు. పోరిటిగడ్డ గ్రామాలలో వీరిని పోలీసులు లారీలోనుండి దింపి నడిపించారు.

అటక్ జిల్లాలో దారుణ సంఘటనలు

మిలిటరీ కాల్పులు; గ్రామాల విధ్వంసన

లాహోర్, మార్చి 16

అటక్ జిల్లాలో కొట్లాటలు ఆగలేదు. పిండీగెబ్ ప్రాంతమంతా వ్యాపించాయి. హిందువులు చుట్టుపట్ల గ్రామాలను వదలి వెళ్ళిపోతున్నారు.

ఉచ్రి, జాల్వాల్ గ్రామాలలో యిళ్ళు-షాపులు తగులబెట్టారు; దోపిడీలు సాగుతున్నవి. అద్వాల్‌పై రౌడీల మూక దాడి చేసింది. మిలిటరీ కాల్పులు సాగించి వారిని తరిమివేశారు. రాజార్ అనేచోట విపరీతంగా ప్రాణనష్టం జరిగింది.

నుల్లా అనే ఊళ్ళో 50 యిళ్ళు దోచి, కాల్చివేశారు చాలమంది ఖూనీ అయ్యారు. కాందిశీకులు ఈ ప్రాంతాలనుండి వెళ్ళిపోతున్నారు.

ఝెలం జిల్లాలో కొంత శాంతి ఏర్పడుతున్నది. ఈప్రాంతంలో మిలిటరీ కాల్పులలో చాలమంది చనిపోయారు.

మిగతా ప్రాంతాలలో పరిస్థితి బాగుపడుతున్నదని, మిలిటరీ పంపుతున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

బ్రిటిష్ కుట్రకు లొంగరాదు

ప్రజలను పోరాటానికి సిద్ధపరచాలి

ఫార్వర్డుబ్లాకు కార్యవర్గ తీర్మానం

కలకత్తా, మార్చి 16

ఫార్వర్డ్‌బ్లాక్ కార్యవర్గం అట్లీ ప్రకటనపై యీ క్రింది తీర్మానం యీ రోజు తయారు చేసింది:

"బ్రిటిష్ ప్రకటన 15 మాసాలు వ్యవధి తీసుకునేందుకు సామ్రాజ్యవాదులు వేసిన పన్నాగం. ఈలోగా వారు భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసి, జాతీయైక్యతను పాడుచేస్తారు. దేశమంతటా సంయుక్త రక్షణ పేర సైనిక కేంద్రాలను ఏర్పరచి, బ్రిటిషు వాణిజ్య వర్తకాలకు న్యాయం కలుగజెయ్యాలంటూ బ్రిటిష్ పెట్టుబడితో దేశానికి ఉచ్చు తగిలించాలనే వారు కుట్రపన్నుతున్నారు. వీటన్నింటిమూలంగా తెరవెనుక బ్రిటిష్ సామ్రాజ్యవాదం పాతుకొని భారతదేశాన్ని పాలించడానికి వీలవుతుంది.

విప్లవానికి ఆయత్తులుకావాలి

"1947 జూన్ నాటికి బ్రిటన్ దేశాన్ని వదలనిపక్షంలో అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు విప్లవ శక్తులను సన్నద్ధం చేయాలని ప్రజలను కోరుతున్నాము. పోరాటంతో సాధించిన అధికారం రైతులకు కార్మికులకు చెందుతుందని, వారే తమ భవిష్యత్తును నిర్ణయించుకోగలరని ప్రకటించవలసినసమయంవచ్చింది. నిజమైనస్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వంక్రింద వర్గపీడనను అంతమొందించాలి.

మతంపేర విభజనకూడదు

"మతంపేర పంజాబునుగాని, బెంగాలునుగాని విభజించేందుకు మేము తీవ్రంగా అసమ్మతి తెలుపుతున్నాము. ఈ విభజనకు వ్యతిరేకంగా విప్లవకారులు, దేశభక్తులు పోరాటం సాగించాలి."

దేశ ప్రజలకు పిచ్చెత్తినట్లుంది

గఫార్‌ఖాన్ విజ్ఞప్తి

పాట్నా, మార్చి 16

ఖాన్ గఫార్‌ఖాన్, సిక్కు [illegible] దగ్గర జరిగిన బహిరంగసభలో [illegible] సించారు.

"భారతదేశం నేడు పిచ్చెత్తినట్లున్నది. మనమే మన ఇళ్ళను తగులబెట్టుకోవడం చూస్తే నా హృదయం బాధపడుతున్నది. నేడు భారతదేశం అంధకారబంధురమైపోయింది. వెళ్ళడుకోవడం దిక్కుదిక్కులా వరికించి విరాళ పొందుతున్నారు.

హిందువులు, ముస్లిములు, సిక్కులు వివిధ రాష్ట్రాలలో కొట్టుకుంటూండడం చూచి ఆవేదన పడి, సామరస్యానికి పనిచేసేందుకే నేను ఇక్కడికి వచ్చాను.

"ఆవేశంతో సరిగా పని చేయ[illegible] మరచిపోతున్నాము. బీహార్‌లో ఏం జరుగుతున్నదో, పంజాబులో ఏం జరుగుతున్నదో మీకు తెలుసు. పిచ్చలితాన్ని మీరుగుర్తించాలి.

"హిందూస్థాన్ అందరికీ మాతృభూమి. ఇక్కడే మనం శాశ్వతంగా కలిసి మెలిసి ఉంటాము. ఇది ఏకఖండం. ఇందులో అందరికీ పరస్పర సామరస్యముండాలి. నేడు మతమాత్రాలు మరచిపోతుండడం విచారకరమైన సంగతి. తమ మతానికి స్వాతంత్ర్యం అపేక్షించేవారు, ఇతర మతాన్ని గౌరవించాలి. పిల్లలను, స్త్రీలను, వృద్ధులను హింస చేయడానికి ఏ మతంలోనూ స్థానంలేదు. మతాన్ని స్వార్థానికి ఉపయోగించుకోరాదు. ఇలాంటి ఆవేశాలవల్లనే హిందూస్థాన్ వినాశ స్థితికి వచ్చింది."

ఇండియాపై పెత్తనానికి అమెరికా పన్నాగం

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

లండన్, మార్చి 17

మొన్న ట్రూమన్ చేసిన ప్రకటనను ఖండిస్తూ బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ఈవేళ ఈ దిగువ ప్రకటన చేసింది:

"ఇండియాపై పెత్తనం సంపాదించడానికి అమెరికా సామ్రాజ్యవాదులు వ్యూహం పన్నుతున్నారు. దానిలో ఒక భాగమే గ్రీసు, టర్కీ ప్రభుత్వాలకు మిలిటరీ, ఆర్థిక సహాయం చేయాలనే నిర్ణయం.

"ప్రపంచ ప్రజాతంత్ర శక్తులన్నింటికి ట్రూమన్ ప్రకటన ఒక సవాలు. ఈ విధానాన్నెదుర్కొని, దానిని పూర్తిగ ఓడించడం అత్యవసరం. లేకపోతే, అమెరికా దురాక్రమణవాదులు ప్రతి దేశంలో ముప్పు కలిగించుకొని తీరుతారు.

బ్రిటిష్ ప్రభుత్వమే అవకాశం కలిగించింది

"అమెరికా పెట్టుబడిదారుల దురాక్రమణ తత్వం ఇంత తీవ్రరూపం తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వమే అవకాశం కలిగించింది. బ్రిటన్ గ్రీసు నాక్రమించుకొని ఉండకపోతే, పని కట్టుకొని యూరప్‌లో అన్ని దేశాల్లోని అభివృద్ధి నిరోధకులకు మద్దతు ఇవ్వకుండకపోతే, ఇంతదూరం రావడానికి వీలు సాధ్యంకాకపోయేది.

బ్రిటనుకు ప్రమాదం

"ట్రూమన్ విధానం బ్రిటన్‌కు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది. చర్చిల్ వంటి కన్సర్వేటివ్ పక్షాన దానా లేబర్ ప్రభుత్వంపై దెబ్బ తీయడానికి ఈ విధానాన్ని తప్పక ఉపయోగిస్తారు. ఆర్థికంగా రాజకీయంగా బ్రిటన్ తమపై పూర్తిగా ఆధారపడేలా చేసుకోడానికి ప్రయత్నిస్తారు.

ఇండియాపై కుట్ర

"ఇండియాలో ప్రజా[illegible] సుతున్న [illegible] బ్రిటిష్ ప్రభుత్వానికి ముసుగులో పెత్తనం సాగించడం అసాధ్యమవుతుంది.

(మిగతా 4 వ పేజీలో)

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 మార్చి 18 : మంగళవారం

డాలర్ రాక్షసుని కబంధ హస్తం

ట్రూమన్ ప్రకటన

ఒకవైపు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు మాస్కోలో సమావేశమయి జర్మనీ సంధి షరతులను గురించి చర్చించు తున్నారు. ఈ సమయంలోనే అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, శాసనసభలో ఒక ముఖ్యమైన ఉపన్యాసం చేశాడు. అమెరికా సామ్రాజ్యవాదం దురుద్దేశ, దురాశలను బయటపెట్టాడు.

యూరపులోనూ, ఇతర ప్రాంతాల్లోనూ ప్రజాస్వామ్యానికి ఆటంకంగావున్న విరంకుశ ప్రభుత్వాలను రక్షించడానికి అమెరికా పూను... [illegible]

...బయటపడింది. యుద్ధరంగంలో కొమింటాంగు సైన్యాలు దెబ్బలు తింటున్నాయి. విదేశాంగ మంత్రుల సభలో మార్షల్ చైనాలో అమెరికా సైన్యం విషయం చర్చించాలని పట్టుదలతున్నాడు.

అందుచేత అమెరికా సామ్రాజ్యవాదం దాటుగావుండి తమ కబంధహస్తాన్ని చాచడానికి వీలుకలుగుటలేదు. తమ కుట్రను రహస్యంగా సాగించడానికి వీలుపడుటలేదు. అందుచేత కమ్యూనిజం విస్తరించడం సహించమనే సాకుతో ఆయాదేశాల్లో ప్రజాస్వామ్యానికి అడ్డుపడే విద్రోహశక్తులను రక్షించుతామని ట్రూమన్ బహిరంగంగా శపథం పూనాడు. మూడు నెలల్లో గ్రీసు, టర్కీలకు 40 కోట్ల డాలర్లు అప్పు ఇస్తామని, సామగ్రిని సలహాదార్లను పంపుతామని బయటపడి చెప్పుకున్నాడు.

అంతేగాని, గ్రీసు ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి, అధిక సంఖ్యాకుల ప్రభుత్వాన్ని రక్షించడానికి పూనుకొంటామని ట్రూమన్ చెప్పినమాటలు ఒట్టిమోసం. గ్రీసులో నేడున్న రాచరిక ప్రభుత్వం ప్రజామోదాన్ని పొందలేదనీ, బ్రిటిష్... [illegible]

మదరాసు రాజకీయాలు

కృపలానీ హితబోధలో కర్తవ్యనిరూపణలేదు

21 వతేదీకి కాంగ్రెస్‌పార్టీ సమావేశం వాయిదా

మరింత కాన్వాసింగుకు దారితీసింది

(మా రాజకీయ విలేఖరి)

మద్రాసు కాంగ్రెసుపార్టీ వ్యవహారాలను సరిదిద్దడానికి రాష్ట్రపతి కృపాలనీగారు వచ్చారు. ప్రకాశం ముఠాను, ప్రతిపక్షులను రాజీ కుదర్చడానికి ప్రయత్నించారు.

ప్రతిపక్షులు ప్రకాశంగారితో కాపురం చేయలేమన్నారు. ఆయన నాయకత్వంలో తమకు విశ్వాసం లేదన్నారు... [illegible]

ప్రకాశంపంతులుగారు కోరినట్లుగా విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకుగాక కొత్తనాయకుని ఎన్నికకు కాంగ్రెసుపక్ష వర్గీయ సమావేశాన్ని మార్చి 21 వ తేదీకి ఏర్పాటుచేశారట.

రాత వ్రాతలు

ఏమైనా కృపలానీగారిలా చేయడం ప్రకాశం పక్షం పత్రికలకు రుచించలేదు... [illegible]

రాజీనామా దిమాండు

హితబోధ

ప్రకాశం రాజీనామా

వాయిదా పర్వం

కృపాలనీ కర్తవ్యం

[illegible]

అపరాలపై కంట్రోలు

మద్రాసు ప్రభుత్వ ఉత్తరువు

మద్రాసు, మార్చి 15

[illegible]

బ్యారక్లకు బొగ్గు

ఫిబ్రవరి 15 వరకు వచ్చిన దరఖాస్తులకు కూడ ఇస్తారు

బెజవాడ, మార్చి 17

[illegible]

ప్రజానృత్యాల నిషేధం

'ప్ర ప్రజానాట్యమండలి ఆర్గనైజర్ ఖండన

బెజవాడ, మార్చి 17

ఆంధ్రరాష్ట్ర ప్రజానాట్యమండలి ఆర్గనైజర్ జి. రాజారావుగారు యిలా ప్రకటన చేస్తున్నారు:

ఈమధ్య బొంబాయి కాంగ్రెస్ మంత్రివర్గం అఖిలభారత ప్రజానాట్యమండలివారి కొన్ని నృత్యాలను పాటలను నిషేధించింది. అందులో మొదటిది కాశ్మీర్ ప్రజా పోరాటాన్ని చిత్రించే బ్యాలెట్. రెండవది నావికుల తిరుగుబాటులో ప్రాణార్పించిన వీరుల అమరగాథ. మూడవది మతకలహాలకు వ్యతిరేకంగా ఐక్యతను ఉద్బోధించే మూకాభినయం... [illegible]

అనంతపురం జిల్లాలో ప్లేగు వ్యాధి

అనంతపురం, మార్చి 14

[illegible]

ఆంధ్రకాంగ్రెసు రాజకీయ మహాసభ

అధ్యక్షుని ఎన్నిక

బెజవాడ, మార్చి 16

[illegible]

రైల్వే కార్మికులందరూ "ప్రధాన కోర్కెలవారం జరపాలి"

మార్చి 18 నుండి 24 వరకు

యం. యస్. యం. కార్మికనాయకుని ప్రకటన

బెజవాడ, మార్చి 17

యం. యస్. యం. రైల్వేయూనియన్ ఆర్గనైజరు క్రిందిప్రకటన చేస్తున్నారు.

యం. యస్. యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ సెంట్రల్ కౌన్సిలు మార్చి 18... [illegible]

కృష్ణాజిల్లా ఖుటారు యజమానులకు, కార్మికులకు రాజీ జరిగింది దానిలో (1) డ్రైవరుకు 60-0-0 కండక్టరుకు 43-0-0. చెకింగు ఇనస్పెక్టరుకు, స్టాండు సూపర్‌వైజరుకు... [illegible]

"కనీస కోర్కెల దినోత్సవం"

రాష్ట్ర కార్మికసంస్థల విజ్ఞప్తి

[illegible]

బస్ కార్మికులలో సమ్మె పరిస్థితులు

కలెక్టరుతీర్పు అమలు జరగలేదు

బెజవాడ, మార్చి 16

[illegible]

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రతినిధుల సభ

బెజవాడ ఏప్రిల్ 19, 20 తేదీలలో

బెజవాడ, మార్చి 16

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు (ఎం. ఎల్. ఏ.) క్రింది ప్రకటన చేస్తున్నారు:

ప్రథమ ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ మహాసభ రాజమండ్రిలో జరిగి నాదాపు రెండు సంవత్సరాలయింది. యీ కాలంలో మన ఉద్యమం ఎంతో అభివృద్ధి చెందింది. కార్మికులు అనేక పోరాటాలు సాగించి విజయం సాధించారు.

ఈరోజు మనను అతిప్రాముఖ్యమైన... [illegible]

హిందీ టీచర్లపై ప్రభుత్వంచిన్నచూపు

బెజవాడ, మార్చి 16

[illegible]

బందరు మున్సిపల్ కార్మికుల విజయం

బందరు, మార్చి 16

[illegible]

కర్నూలులో కట్టెలు ధాన్యం కరువు

కర్నూలు, మార్చి

[illegible]

గన్నవరం పంచాయితీ డిపో నిర్లక్ష్యం

గన్నవరం, మార్చి

[illegible]

దొంగబట్టల వ్యాపారి పట్టుబడ్డాడు

తెనాలి, మార్చి 14

[illegible]

...వర్తులుగా (1) కుప్పా వెంకటేశ్వర్లు, (2) తాళ్ళూరు భూషయ్య (3) కల్యాణం వీరయ్యగార్లు వున్నారని గద్దె రామయ్యగారు వ్రాస్తున్నారు.

ట్రూమన్ విధానం ప్రపంచ శాంతికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

...కో అక్కడి జాతీయ పక్షాలకు బ్రిటన్ ...వ అధికారాలు ఇవ్వవలసి వస్తుంది. ఈవిధంగా బ్రిటన్ పరిస్థితిలోనుంచి దాని ...స్థానాన్ని ఇండియాపై తన పెత్తనం కిందికి ...వాలని అమెరికా కుట్రలు సాగిస్తుంది ...ల్లో ఒక్కసారిగా మధ్యధరా సముద్రంపై పూర్తి పెత్తనం సంపాదించడానికి ...తూంది.

"ఆంగ్లో-అమెరికన్ కూటమి ఈ విధంగా ...మవుతుంది. బ్రిటన్ నానాటికీ ...హీనస్థితికి దిగజారిపోతూంది. ఇక బ్రిటిష్ ప్రజలు జాగ్రత్తపడాలి. వెంటనే బ్రిటిష్ సేనలు గ్రీసును ఖాళీచేసి, అక్కడి ప్రజావక్షాలకు ప్రజాతంత్ర వ్యవస్థను స్థాపించుకొను అవకాశమివ్వాలని ప్రభుత్వముపై లేబరుపార్టీ ఒత్తిడి తేవాలి. ఆంగ్లో-సోవియటు ఒడంబడికలోని లోపాలను తొలగించి, దాని వ్యవధిని పొడిగించాలని కోరాలి."

కార్మికసంస్థల ఆందోళన

ఫ్యాక్టరీ కార్మిక ప్రతినిధుల (షాప్ స్టూవర్డ్సు) పర్కింగుకమిటీ, బ్రిటిష్ ప్రభుత్వం ట్రూమన్ ప్రకటనను ఖండించాలని కోరుతూ ఒక తీర్మానంచేసింది ట్రూమన్ విధానం మరొక ప్రపంచయుద్ధానికి పెద్ద ఉరుకు అని ఖండించింది.

దాతృత్వం ముసుగుతో దురాక్రమణతత్వం

'ప్రవ్దా' ఖండన

మాస్కో, మార్చి 15

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవ్దా' ట్రూమన్ ఉపన్యాసంపై ఇలా సంపాదకీయం వ్రాసింది:

"గ్రీసుకు సాయంచేయడానికంటూ ట్రూమన్ తీసుకున్న నిర్ణయం గ్రీసు స్వాతంత్ర్యాన్ని తుడిచిపెట్టేస్తూంది. అమెరికా పెత్తనాన్ని నిర్దాక్షిణ్యంగా రుద్దుతూంది.

"గ్రీసుకు, టర్కీకి ప్రభుత్వ మిలిటరీ నిపుణులను పంపాలని, అప్పులివ్వాలని ట్రూమన్ చేసిన ప్రకటన ప్రపంచంలో చాల కలవరం కలిగించింది. ఆదేశాల ప్రజలకు మేలుచేయాలనే ఉద్దేశంతో కాదు ఈనిర్ణయం తీసుకున్నది. విదేశ పెట్టుబడిదారులకు కొత్తులై, స్వదేశాల్లో ఇప్పటి దుస్థితినంతటినీ తెచ్చిపెట్టిన ప్రస్తుత గ్రీకు, టర్కీ ప్రభుత్వాలను పూర్తిగ బలపరచడమే ట్రూమన్ ఉద్దేశం.

"బ్రిటన్ స్థానాన్ని అక్రమించుకుంటూ న్నాడు ట్రూమన్. గ్రీసులో బ్రిటన్ అనుసరించిన విధానాన్నే తాను కొనసాగించదలచుకున్నట్లు స్పష్టం చేశాడు. దాతృత్వం ముసుగులో సామ్రాజ్యవాద దురాక్రమణకు తలపడుచున్నారని ఈ మాటలు స్పష్టం చేశాయి.

"భద్రతాసంఘం నియమించిన విచారణ సంఘం గ్రీసులో ఇంకా పరిశీలన సాగిస్తుండగనే ట్రూమన్ ఈ ప్రకటన చేయడం వింతగా ఉందని" విమర్శించింది. ట్రూమన్ విశదపరచిన విధానం మిత్రరాజ్య ప్రణాళికకు పూర్తిగా విరుద్ధమని ఖండించింది.

(ఇజ్వెస్తియా విమర్శను విన్న ప్రచురించాం)

ట్రూమన్ కొత్త పంథా ప్రపంచ శాంతికి చాలా ప్రమాదకరమని మాస్కోలో వివిధ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నట్లు విలేఖరులు తెలుపుతున్నారు. ఈ విధానం ముఖ్యంగా రష్యాకు వ్యతిరేకించడానికే ఉద్దేశింపబడిందని వారు నిశ్చితంగా అనుకుంటున్నారు.

సోవియటుకు వ్యతిరేకంగా అమెరికా నాయకత్వంకింద పడమటి దేశాలన్నీ కూటమిగా ఏర్పడాలని చర్చిల్ లోగడ ఫుల్టన్‌లో చేసిన ఉపన్యాసంతో ఇది సరితూగుతుందని అన్నారు.

హిట్లర్ అడుగుజాడల్లో ట్రూమన్

యుగోస్లేవియా విమర్శ

బెల్‌గ్రేడు, మార్చి 16

"అమెరికా ప్రభుత్వం ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకో నిశ్చయించింది. పీఠిని ఏయమంలేకుండా మిత్రరాజ్య ప్రణాళికను కాలదన్నడానికి ఒడిగట్టింది" అని యుగోస్లేవియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'బోర్బా' తీవ్రంగా విమర్శించింది.

"గ్రీకు, టర్కీ దేశాలను తమ బానిస దేశాలుగ చేసుకోదలచిన అమెరికా సామ్రాజ్యవాదుల దుర్వాంఛ ఈ ప్రకటనలో మార్మోగుతూంది. దీని ప్రాధాన్యత అంత మాత్రమేకాదు. ప్రాచ్య, పడమటి ఆసియా, మధ్యధరా ప్రాంత దేశాలను కూడా దాసులుగా చేసుకోవాలనే దురుద్దేశం దీనిలో స్పష్టంగా కనిపిస్తూంది.

"ఈవిధంగా ప్రపంచ ప్రాబల్యంకోసం ప్రాకులాడడంలో అమెరికా సామ్రాజ్యవాదులు ఈనాడు అవలంబిస్తున్న పద్ధతులకు ప్రజాతంత్ర యూరప్ దేశాలపై ట్రూమన్ వేసిన అపవాదులు, సోవియటుపైనా, కమ్యూనిస్టులపైనా దుమ్మెత్తిపోస్తూ ఆయన పలికిన పలుకులూ ప్రబల నిదర్శనం.

"నాజీ హిట్లరుకూడా ఇలాంటి పద్ధతులనే అవలంబించాడు. పలపదేశాలను అణగద్రొక్కడానికే కాదు. బ్రిటిష్ సామ్రాజ్యంపై కూడా దెబ్బతీయడానికి అమెరికా ఈ పద్ధతులను అనుసరిస్తూంది.

"బ్రిటిష్ సామ్రాజ్యం ఈనాడు తీవ్ర సంక్షోభా న్నెదుర్కొంటూంది. దీని నదు కాశంగా తీసుకొని, బ్రిటన్ పెత్తనంక్రింద ఉండిన ఒక్కొక్క స్థానాన్ని స్వాధీనం చేసుకోడానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు.

బ్రిటను ఆత్మ వినాశకర పంథా

"బ్రిటిష్ పాలకవర్గం చేంబర్లేను సిద్ధాంతాలను వదలలేదు. సోవియటుపైనా, యితర ప్రజాతంత్రాలపైనా యుద్ధమే వీరి ప్రధానాశయము. ఆ యుద్ధాన్ని గురించి ఊహలే వీరి ఆకాంక్షలు. ఆ దృక్పథంతోనే అమెరికాకు, సోవియటుకు తగాదా తెచ్చిపెట్టడానికి వీరు ఎంతకైనా సిద్ధపడుతున్నారు. ఇందుకోసమే వారు ఇతర దేశాల స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు బలి చేయడానికి ఒడిగడుతున్నారు. ఇప్పుడు గ్రీసు, టర్కీ దేశాల తలుపులను అమెరికా దురాక్రమణదారులకు తెరిచారు."

మిత్రరాజ్యసమితికి రూపం దిద్దవలసిన బాధ్యత అమెరికాదట

ఫిలడెల్ఫియా, మార్చి 15

అమెరికా వాణిజ్యమంత్రి ఈవేళ ఇలా ఉపన్యసించాడు:

"ట్రూమన్ ప్రకటనప్రకారం, అవసరం వస్తే, అమెరికా పౌరాబలం గ్రీసు, టర్కీ విషయాల్లో పరిమితంగానే జోక్యంకలిగించుకుంటాయి. మిగతా సహాయం అంతా నిపుణులరూపంగానే ఉంటుంది. వీరు ఇప్పుడక్కడున్న మిలిటరీ, తదితర ప్రతినిధివర్గాలతో కలిసి పనిచేస్తారు." అతనింకా ఇలా అన్నాడు:

"అమెరికా తన బలాలను బాగా అభివృద్ధిచేసుకోవాలి. మిత్రరాజ్యసమితి శైశవావస్థలోనే ఉంది. దీనికి రూపం దిద్దవలసిన బాధ్యత అమెరికాపైనే ఉంది."

అమెరికా ప్లానులవివరాలు

ఆయా దేశాల్లో ధనరూపంగా జోక్యం కలిగించుకోవడం గురించి అమెరికా ప్రభుత్వం వేసిన ప్లానులను 'ఆర్మీ అండు నేవీ' అనే పత్రిక కొంత బయటపెట్టింది. దీని సంపాదకుడు అమెరికా విదేశాంగమంత్రి మార్షల్‌కు ఆప్తమిత్రుడు.

గ్రీసు, టర్కీలకింద 40 కోట్ల డాలర్లు, చైనాకింద 60 కోట్లు, కొరియాకింద 20 కోట్లు, ఆస్ట్రియాకింద 16½ కోట్లు, బాల్కన్ దేశాలకింద 20 కోట్లు, జర్మనీకింద 47½ కోట్లు, జపాను, తదితర పసిఫిక్కు దేశాలకింద 20కోట్లు, ఇంకా ఇతర దేశాలు కలుపుకొని మొత్తం 676 కోట్లు ఖర్చుపెట్టడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించుకుందని ఈ పత్రిక తెలిపింది.

సైనిక, నౌకా, వైమానికశాఖల విషయంలోను, విదేశాంగమంత్రి అయిన మార్షల్ లోను పూర్తిగా సంప్రదించే ట్రూమన్ ఈ నిర్ణయాలు చేశాడనికూడా ఈ పత్రిక బయటపెట్టింది.

'చైనా సమస్యపై చర్చలు కూడదు'

అమెరికామంత్రి మాట తప్పేడు

మాస్కో, మార్చి 18

చైనాలోని పరిస్థితులను గురించి, అనధికారీత్యా చర్చించడానికి విదేశాంగ మంత్రుల సమావేశంలో ఇటీవల నిర్ణయించుకున్నారు. ఈ అనధికార చర్చలకు చైనాప్రతినిధినికూడ పిలవడానికి అంగీకరించారు. తన ఇష్టంతో ఎక్కడ బయటపడుతుందో అని కొమింటాంగు ప్రభుత్వం దీనికి ఆక్షేపణ తెలిపింది. చైనాను గురించి చర్చించడానికి వీల్లేదంటూ విదేశాంగ సమావేశానికి ఈవేళ జాబు పంపింది. తన ప్రతినిధిని పంపదంది.

అమెరికా విదేశాంగమంత్రి వెంటనే దీనిని అవకాశంగా తీసుకొని, చైనాను గురించి ఏలాటి చర్చలకు తాను అంగీకరించనని ఈవేళ తెలిపాడు. చైనాను గురించి వ్రాతమూలకంగా మాత్రమే ఒకరికొకరు తెలుపుకుందామన్నాడు.

నాజీ విధ్వంసనకు మలొటావ్ సూచనలు

మొన్నటి సమావేశంలో నాజీ విధ్వంసన కార్యక్రమం గురించి చర్చ సాగింది. ఈ కార్యక్రమంకూడా సరిగా సాగలేదని చెప్పి, మలొటావ్ యీ దిగువ సూచనలు చేశాడు:

"ఉద్యోగాల్లోఉన్న నాజీలనందరినీ వెంటనే తొలగించాలి. నాజీ విధ్వంసన కోర్టులు తమ పనిని త్వరగా ముగించేలా చూడాలి. నాజీ ముఖ్యులను వెంటనే శిక్షించాలి. కాని నాజీపార్టీ సభ్యులందరినీ దండించడం అనవసరము. దేశమంతటా తమ ఉద్యమాన్ని సాగించుకోడానికి ప్రజాతంత్ర పక్షాలకూ, ట్రేడ్‌యూనియన్లకూ హక్కు ఇవ్వాలి. జర్మనీ దేశమంతటా ఒకేవిధమైన ఎన్నికలవిధానాన్ని అమలు జరపాలి. భూస్వామ్యకోటలను దామాషా ప్రాతిపదికన అమలుజరపాలి. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు అధీన మండలాల్లో వ్యవసాయక సంస్కరణలు అమలు జరపాలి."

అమెరికా అధీనమండలంలో పనిచేస్తున్న జర్మన్ న్యాయాధికారుల్లో మాటికి 35 మంది వెనుకటి నాజీలే అని మలొటావ్ బయటపెట్టాడు. పత్రికా స్వాతంత్ర్యం పేరిట దురాక్రమణ తత్వాన్ని మళ్ళా ప్రచారం చేస్తున్న వారికి స్వాతంత్ర్యం ఇవ్వడం తగదన్నాడు.

అమెరికా విదేశాంగమంత్రి మార్షల్ మలొటావ్‌కు జవాబు చెబుతూ మలొటావ్ పేర్కొన్న న్యాయాధికారులు హిట్లరు ప్రభుత్వంలో కూడా ఆ పదవుల్లో ఉన్నవారేనని ఒప్పుకున్నాడు. కాని, తగు విచారణచేసి, వారికి నాజీపార్టీతో ఏమీ సంబంధంలేదని తెలుసుకున్న తరువాతనే వారికాపదవులు తిరిగి ఇచ్చారట.

జర్మన్ యుద్ధఖైదీలు

తరవాత జర్మన్ యుద్ధఖైదీల విషయం వచ్చింది. బ్రిటన్, అమెరికా ఫ్రాన్సుల వద్ద ఎందరెందరు యుద్ధఖైదీలున్నారో తెలిపారు. అమెరికా కింద 15, 103 మంది జర్మన్ యుద్ధఖైదీలున్నారట. వారానికి వేయి మంది చొప్పున వీరిని ఇళ్ళకు పంపివేస్తున్నారట వీరూ. యుద్ధనేరస్థులుగా ఉన్నవారూ కాక మరొక 16, 875 మంది జర్మన్లు అమెరికా అధీన మండలంలో ఖైదీలుగా ఉన్నారట.

జర్మనీలో కాక ఇతర ప్రాంతాల్లో బ్రిటన్ కింద ఉన్న జర్మన్ యుద్ధ ఖైదీలు 4,35, 295 మంది అట. వీరిలో ప్రస్తుతం నెలకు 17,600 చొప్పున ఇళ్ళకు పంపివేస్తున్నారట. బ్రిటిష్ అధీన జర్మనీలో ఎంతమంది ఉన్నారో తెలుపలేదు.

ఫ్రాన్సుకింద మొత్తం 6,31,488 మంది యుద్ధఖైదీలున్నారట. వీరిలో అయిదులక్షల మందిని ఫ్రాన్సు పునర్నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు.

టాస్ ప్రకటన

రష్యాలో మొత్తం 8,90,532 మంది యుద్ధఖైదీలున్నారని సోవియటువార్తాసంస్థ టాస్ ఈవేళ ప్రకటించింది.

జర్మనీ లొంగిపోయిన తరువాత మొత్తం 10,13,874 మంది జర్మన్ ఖైదీలను సోవియటు ప్రభుత్వం విడుదలచేసి, ఇళ్ళకు పంపిందని టాస్ తెలిపింది.

బీదరైతులకుభూములివ్వాలి

రాష్ట్రంలో శాంతీ, అభివృద్ధీ దానిమీదనే ఆధారపడి వుంటాయి

మద్రాసు అసెంబ్లీలో రివెన్యూ మంత్రి

లీగు సభ్యుల అభివృద్ధి నిరోధక పంథా

మద్రాసు, మార్చి 16

మద్రాసు అసెంబ్లీ బడ్జెటు సమావేశంలో రివెన్యూమంత్రి కోరిన గ్రాంట్లమీద మహమ్మద్ ఇబ్రహీం తెచ్చిన కోతతీర్మానాన్ని బలపరుస్తూ లీగు అమీరుద్దీన్ మాట్లాడారు. జమీందార్లకు తగినంతప్రతిఫలం ఇవ్వాలనీ, ధాన్యం ఉత్పత్తి చెయ్యాలనే ఉత్సాహం తగ్గిపోతుందని భయం చూపుతూ వ్యవసాయాదాయాలపన్ను బిల్లుచేయకూడదనీ అమె అన్నారు.

ఎన్. ఎమ్. అన్వర్ రాష్ట్రంలోవచ్చిన ఆహారపదార్థాలకరువు వ్యవసాయంయొక్క హీనస్థితిని తెలుపుతూందనీ, వ్యవసాయానికి అర్హంగావున్నభూమిని ఇంకా వ్యర్థంగానే వుంచారనీ, ఆ భూములు వ్యవసాయంచేయడానికి శక్తివుండదు గనక సైన్యాలనుండి వచ్చినవారి కివ్వాలనే అభిప్రాయం తప్పు అనీ చెప్పారు. వ్యవసాయాదాయపు పన్ను వేసేటప్పుడు దాలివాలని ఆదాయాలుగల భూములపై పన్ను పోవాలన్నారు.

హరిజనులు ఇతర వర్గాలతో సమానస్థితికి వచ్చేటందుకు తగిన సౌకర్యాలు, అనుకూలాలు ఏర్పరచాలని గోవిందదాసు చెప్పారు.

భూములు చిన్న చిన్న ముక్కలుగా విభజించబడకుండా శ్రద్ధ తీసుకోవాలని అబ్దుల్ మజీద్ చెప్పారు భూములులేని వ్యవసాయకూలీలకు భూములు యిచ్చే బిల్లు ప్రభుత్వం చేయ తలపెట్టిందా అని అడిగారు. "మాజీసైనికులకోసం ప్రత్యేకించిన భూముల పంపక విషయంలో ప్రభుత్వం సంతృప్తికరంగా వ్యవహరించడంలేదు. భూములు ఇవ్వడంలో పార్టీ రాజకీయాలకు ప్రాముఖ్యత నిస్తున్నారు." —అన్నారు.

మలబారులో ప్రభుత్వానికి రైతుకూ మధ్యనున్న దళారులను రద్దు చేయరాదని శీతి సాహెబ్ కోరారు

ముస్లిం సభ్యులందరూ రెవెన్యూశాఖలోని ఉద్యోగాలలో తగినంతమంది ముస్లిములకు ప్రాధాన్యత నివ్వడంలేదని అసంతృప్తి తెలిపారు.

చర్చలకు రివెన్యూమంత్రి సమాధానం ఇస్తూ రివెన్యూ శాఖలోని పెద్ద వుద్యోగులలో 6వ వంతు (కోటాప్రకారం) ముస్లింలే యున్నారని లెక్కలు చూపించి తర్వాత రాష్ట్రప్రభుత్వపు రివెన్యూ విధానాన్ని యీ విధంగా తెలిపారు.

"పరిశ్రమలు అభివృద్ధిపరచి హెచ్చుమందికి పని కల్పించడం, భూములు లేని వారికి భూములివ్వడం అనే రెండు సమస్యలు సక్రమంగా సరిదిద్దకుంటే ఏదేశమూ శాంతి, అభివృద్ధి పొందలేదు. దేశంలో రైతులలోగల అశాంతి పెరుగుతుంది. కాని చట్టాలు ఒక్కనాటితో తయారయిపోవు. 100కి 72 మంది రైతులు వ్యవసాయానికి భూములు లేక రాత్రింబగళ్ళు కష్టపడి జమీందార్ల బొజ్జలు నింపుతున్నారు. ఇవన్నీ మనసులో వుంచుకొనే బిల్లు తెస్తున్నాం.

"మలబారులో మధ్యదళారులను అందరినీ మిగిల్చితే రైతుకు మిగిలేదేమీ వుండదు. రైతుకు అనుకూలమైన చట్టం చేస్తాం.

"ఇప్పుడున్న పన్నుపద్ధతి పోవాలని అందరూ ఒప్పుకొన్నారు. ఆదాయమును బట్టి పన్నువుండాలో, శిస్తువృద్ధిక్రమానుసారం పన్నులు వేసే పద్ధతి వుండాలో మీరు నిర్ణయించుకుగావి. అంతవరకు ఆదాయం పన్ను వేయకూడదనే దానికి అంగీకరించము. మన రాష్ట్రంలో ఇతరచోట్లకంటె రైతుకు ఆదాయంఎక్కువ వదిలాము. యు. పి.లో 2వేల రూపాయలు పైబడినదానికే పన్ను వేస్తున్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయపు ఆస్తులు పోను 6 వేలు అవధి ఏర్పరిచాం. మేమంటే ఇంతతో పోనిస్తున్నాం. ఇప్పుడు భూస్వాములు దీనికే అంగీకరించకపోతే భవిష్యత్తులో ఇప్పటికంటె అధ్వాన్నం అవుతుంది. ముందు వారు ఇంతకంటె తీవ్రమైన కానునాలు తెస్తారు. భూములు లేనివారు ఏర్పరచుకొన్న కో ఆపరేటివ్‌లకు బంజరు భూములిచ్చాము. ప్రజలు నిర్మాణయుతంగా సిద్ధం అయితే ప్రభుత్వం భూములివ్వడానికి సిద్ధంగావుంది."

రాష్ట్రంలో ప్రజల ఇండ్ల సమస్యలను గురించి చెప్తూ, రివెన్యూమంత్రి గ్రామాలలో ప్రజలకు ఇండ్ల స్థలాలు ఏర్పరచడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవలసివుందన్నారు. ఆ సంగతిని మంత్రివర్గం ఆలోచిస్తుందన్నారు.

తర్వాత కోత తీర్మానం ఉపసంహరించుకోబడింది.

సమావేశం సోమవారానికి వాయిదా పడింది.

బట్టల మిల్లులు 24 గంటల పనిచేయించాలి.

నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యులు కామ్రేడ్ వి. వెంకటేశ్వర్లుగారు బట్టల మిల్లులను 3 షిఫ్టులుగా 24 గంటలూ పనిచేయించి ఎక్కువబట్ట తయారుచేయించడానికి ప్రయత్నిస్తున్నారాయని ప్రశ్నించారు. ఫ్యాక్టరీలలో పనిచేయించవలసిన షిఫ్టులు నిర్ణయించడానికి ప్రభుత్వానికి అధికారంలేదని కార్మిక మంత్రి సమాధానం ఇచ్చారు.

వెంకటేశ్వర్లుగారిమరియొక ప్రశ్నకుసమాధాన మిస్తూ బకింగ్‌హామ్ కర్నాటిక్ మిల్లు కార్మికుల తగాయిదా పరిష్కారానికి ప్రయత్నించామనీ, ఇంకా ప్రయత్నాలు సాగిస్తామనీ గిరిగారు చెప్పారు.

చేనేతపారిశ్రామికులు వడుకునూలు నేసే టట్లు వత్తిడి తెస్తున్నారాయని వెంకటేశ్వర్లు గారు ప్రశ్నించారు.

దానికిగిరిగారు అటువంటిదేమీ లేదన్నారు. "వడుకునూలు నేతకు అలవాటు పడ్డవారు కూడా మిల్లునూలు రేషన్ కార్డులు సంపాదించడంవలన మిల్లు నూలు పరవర్తకుల దిక్కుల్లో పరధమూ, వడుకునూలు నిల్వ వుండిపోవడమూ జరిగిందనీ, ఆ కారణంచేత అదివరకు వడుకునూలు నేతకు అలవాటు పడ్డవారికి మిల్లునూలు రేషన్ కార్డులు రద్దు చేశామని" చెప్పారు. వడుకునూలు వస్త్రం నేయలేని రోజే మరల మిల్లునూలుకు రేషన్ కార్డు ఇచ్చామన్నారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogbalrajapuram, Bezwada.

END OF ISSUE